శ్రీ బండ్ల సుబ్రహ్మణ్యముగారు రచించిన "కుమార విజయము" సాంతము చదివితిని. కనులు తెఱచి చదువుచున్నంతసేపు శ్రవ్యకావ్యమై, కనులుమూసి తత్పర్యాలోచన సేయునపుడు దృశ్యకావ్యమై మనసును రంజింపఁజేసినది యీ గ్రంథము.

నాటకము నాట్యోపయోగితాగుణముకలదిగా నుండవలెను. ఈదృష్టిని జూచిన ఈగ్రంథము వన్నెకెక్కును. రంగసంభారములను (ఉదా॥ పుట 23, 29, 31) సూచించిన ఈకవి రంగానుభవము మెండుగాఁగలవాఁడని చెప్పక చెప్పకొనుచున్నాఁడు. సంభాషణలలో సామెతలు అహమహమికతో సందర్భోచితముగా, బహుళముగా జాఱలినవి. అట్లే నుడికారములు జాతిప్రాణమై యొప్పినవి. రసభంజకములుగాని సంస్కృతసమాసఘటన శ్రవోలంకృతిగా మెఱసినది. పద్యాంతములు ప్రాయశః కాకుసంబోధాంతములయి రంగస్థలోపయుక్తముగానున్నవి.

నాటకమంతయు కాళిదాసుని జ్ఞప్తికిఁ దెచ్చును. పద్యరచన ఒక్కొక్కచో పోతనను దలపించును. ("మారుఁడు"... ... ... "బాలుఁడు" పుట 71)

51 పుటలోని "రాహుకళ" 43 పుటలోని "నిప్పుతోఁ జెరలాట" నాటకకళకు మెరుగుపెట్టు వజ్రపుఁ దునకలు.

యుద్ధప్రదర్శనము రంగస్థలమున చేయించిన యీ కవి ఆధునిక లక్షణములను జీర్ణము చేసికొన్నవాఁడని తెల్పును. లక్షణము మారకూడదా?

సర్వథా ప్రదర్శన యోగ్యమైన యీనాటకము చిరకాలము సాహిత్యరంగమున వెలయఁగలదని ఆశించుచున్నాను. ఇట్లే ముందు ఈ కవి సరసనాటకములను రచించి ఆంధ్రభాషామాపను కై సేయుగాతమని భగవంతునిఁ బ్రార్థింతును.

ద్వాదశ భాషావిశారద
కోట సుందరరామశర్మ
Ministry of Education.

ఢిల్లీ
1-3-'58

సీ॥ కామైకదృష్టిమైఁ గామరూపిగవచ్చి
వదరగానచ్చర వాడగాదు
అర్థరాత్రమునందు అగ్గిపాల్ సేతకై
మెల్లఁగాఁ జన మునిపల్లెగాదు
తప్పఁదాగి యథేచ్ఛ తైతక్కలాడుచుఁ
గేలిసల్పఁగఁ బానశాలగాదు
పొంగి నింగింజేరి దొంగతనమ్ముగా
నార్పివేయంగ హోమాగ్నిగాదు

గీ॥ యుగయుగమ్ములఁ బగతురపొగరడంచి
విజయభేరిని మోగించి వేడ్కమించి
వేయియంచుల రాణించు నాయుధమ్ము
వేచియున్నది యనిఁ దెగవేయ తలువ!

తార:- ఓరీ! నల్లవాఁడా! నీ యెల్లిదపుమాటలిఁక మెల్లఁగ చాలింపుము. త్రుళ్ళిపడినచో మదీయ గదాదండంబుచేఁ ద్రెళ్ళెదవు. వీరాధివీరులను జంపితినని విఱ్ఱవీగుచుంటివా?

సీ॥ ప్రళయకాలమునాఁడు ప్రాణభీతినిజెంది
మామగీమునడాఁగు మగతనంబు
హాలాహలజ్వాల నణఁసఁజాలక మహే
శా! యని పఱతెంచు సాహసంబు
దక్షయజ్ఞధ్వంస దారుణంబున వీర
భద్రునింగని పాఱు బాహుబలము
మును జలంధరుతోడ మోహారంబును మాని
వలసతోఁ ద్రవనుబట్టు వాడితనము

గీ॥ ఎఱుఁగ లేమొక్క! నీవేల యెఱుఁగఁజేయుఁ
బూనినాఁడ విసీ! తల్లి పుట్టినిల్లు
మేనమామకుఁ దెలుపంగఁ బూనినట్లు
చెప్పుకొననేల అయ్యయ్యో! సిగ్గుచేటు.

